## II. ధారాళంగా చదవడం - అర్థంచేసుకొని ప్రతిస్పందించడం:

1. కిందివాక్యాలు పాఠంలోని ఏ పేరాలో ఉన్నవో గుర్తించి, పేరాకు శీర్షికను పెట్టండి. (విద్యార్థి కృత్యం)

| | పేరాసంఖ్య | శీర్షిక |
|---|---|---|
| పడవలో రిసెప్షన్ రూం కూడా ఉంటుంది.<br>నేను ధోవతి శేర్వానీలో ఉంటిని<br>ఏవేళ ప్రాణం పోతుందో<br>మేము పడవనుండి దిగేవరకుసూర్యాస్తమయం అయింది. | | |

2. కింది పేరాను చదివి, ప్రశ్నలకు జవాబులు రాయండి.

హైదరాబాద్ నుండి నేను రైలులో బాసర రైల్వే స్టేషన్కు చేరుకున్నాను. అక్కడి నుండి బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతీదేవి ఆలయానికి చేరుకున్నాను. ఆధ్యాత్మికత విలసిల్లే ప్రశాంత సుందర ప్రదేశంలో, గోదావరి నదీతీరాన ఈ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఉన్నది.

ఇక్కడి సరస్వతీదేవి సైకతమూర్తిని వ్యాసమహర్షి మలిచాడని ప్రసిద్ధి. ఈ వాగ్దేవతా సమక్షంలో వసంత పంచమిరోజు పిల్లలకు విద్యాభ్యాసం చేయిస్తే మంచి విద్యావంతులు అవుతారని ప్రతీతి. దసరాపండుగ రోజుల్లో అమ్మవారికి నవరాత్రి ఉత్సవాలు జరుపుతారు. ఒక్కొక్కరోజు ఒక్కొక్క అవతారమూర్తిగా అమ్మవారిని అలంకరిస్తారు. ఈ రోజుల్లో భక్తులు తండోపతండాలుగా వచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు. ఈ పుణ్యక్షేత్రం ఆదిలాబాద్ జిల్లాలో ఉన్నది.

. ప్రశ్నలు:

అ.బాసర పుణ్యక్షేత్రంలోని దేవత ఎవరు?
జ. శ్రీ జ్ఞాన సరస్వతీ దేవి
ఆ. సరస్వతీ దేవి ఆలయం ఏ నదీతీరాన ఉన్నది?
జ. గోదావరి
ఇ. సరస్వతీ దేవి సైకతమూర్తిని మలచినవారు ఎవరు?
జ. వ్యాసమహర్షి
ఈ. నవరాత్రి ఉత్సవాలు ఎప్పుడు జరుగుతాయి?
జ. దసరా పండుగ సమయంలో
ఉ. పై పేరాకు శీర్షికను సూచించండి.
జ. “బాసర పుణ్యక్షేత్రం”

## III. స్వీయరచన:

1. ఈ క్రింది ప్రశ్నలకు ఐదేసి వాకా జవాబులు రాయండి.

అ.దూరప్రయాణాలకు పోయేటపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు ఏమిటి?

జ. **జాగ్రత్తలు:**
1) ఆయా ప్రాంతాల యొక్క సామాజిక ఆహారపు అలవాట్లు తెలుసుకోవాలి.
2) వాతావరణ పరిస్థితులు తెలుసుకొని ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకోవాలి.
3) కావలసిన అడ్రసులు, ఫోన్ నెంబర్లు, ప్రాథమిక చికిత్సా వసరులు అందుబాటులో ఉంచుకోవాలి.
4) తోటివారితో స్నేహపూర్వకమైన సంభాషణ, సంబంధాలను కొనసాగించాలి.
5) వసతి సౌకర్యాలు ముందే ఏర్పాటు చేసుకోవాలి.

ఆ. రచయిత ఉన్నత విద్య కోసం పట్టుదలతో ఇంగ్లాండు వెళ్ళాడు కదా! దీని ద్వారా మీరేం గ్రహించారు?
జ. రచయిత పట్టుదలతో అనుకున్న కార్యాన్ని సాధించాలనే సంకల్ప బలంతో పేదవాడైనప్పటికి అనుకున్నవిధంగా ఉన్నత విద్య పూర్తిచేసి, దేశానికి ఏదైనా చేయాలనే దృఢనిశ్చయంతో ఇంగ్లాండు వెళ్ళటాన్ని బట్టి మనం అనుకున్న లక్ష్యాన్ని సాధించటానికి పేదరికము ఆర్థిక పరిస్థితులు అడ్డుకావనేవిషయాన్ని గ్రహించాను. "మనసుంటే మార్గాలెన్నో" అన్నట్లుగా మనిషి అనుకుంటే ఏదైనా సాధించవచ్చు. దానికి పట్టుదల, లక్ష్యం ఉండాలి.

ఇ. "ఉన్నతలక్ష్యం పట్టుదల ఉంటే దేనినైనా సాధించవచ్చు." వివరించండి?
జ.ఉన్నత లక్ష్యం పట్టుదల ఉంటే దేనినైనా సాధించవచ్చు. ఎలాగంటే మనం సాధించాల్సిన లక్ష్యంముందున్నపుడు ఎటువంటి పరిస్థితులు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కొంటాము. మనకు ఏదైనా అవాంతరము ఎదురైనపుడు సంకోచించకుండా ఇతరుల సహాయం తీసుకుంటాము. సాధించాల్సిన లక్ష్యంకోసం గర్వాన్ని, అహంకారాన్ని విడిచిపెట్టి, మార్గదర్శకులైన వ్యక్తుల సహకారంతో, లక్ష్యసిద్ధికోసం ముందుకు సాగాలి. పట్టుదలతో అహర్నిశలు శ్రమించి అనుకున్న లక్ష్యాన్ని సాధించి విజయాన్ని పొందుతాము.
ఈ.కొత్త ప్రదేశాన్ని దర్శించినపుడు అక్కడ తెలియని విషయాలు తెలుసుకోవటానికి మీరేం చేస్తారు?
1) కొత్త ప్రదేశంలో తెలియని విషయాలు తెలుసుకోవడానికి స్నేహితులను, బంధువులను, సంప్రదిస్తాను.
2) ఆ ప్రదేశాన్ని గూర్చి తెలిసిన వ్యక్తుల (గైడెన్స్) సహాయం తీసుకుంటాను.
3) అవసరమైన ఫోన్ నెంబర్లు, చిరునామాలు నా దగ్గర ఉంచుకుంటాను.
4) ఆయా ప్రాంతాలకి చెందిన సమాచారాన్ని సంబంధిత అధికారుల సహాయంతో తీసుకుని సంతోషంగా ప్రయాణం సాగిస్తాను.

2. ఈ క్రింది ప్రశ్నలకు పది వాక్యాలలో జవాబులు రాయండి.
అ."అనుకున్నది సాధించటంలో కలిగే తృప్తి అనంతమైంది" ముద్దు రామకృష్ణయ్య సముద్ర ప్రయాణం ఆధారంగా వివరించండి.
జ. "అనుకున్నది సాధించటంలో కలిగే తృప్తి అనంతమైనది." అను విషయం మన ముద్దు రామకృష్ణయ్య సముద్ర ప్రయాణం పాఠంలో తెలుస్తుంది. ముద్దు రామకృష్ణయ్య గారి లక్ష్యాన్ని మనం పరిశీలించినపుడు మనకున్నది సాధ్యమేనా అనిపిస్తుంది. ఆర్థిక స్థితిగతులు సరిగా సహకరించకపోయినా ఉన్నత విద్య

Brainbox learn easy

కోసం విదేశాలకు వెళ్ళాలనుకోవటం కష్టసాధ్యమైన పని. అందులోను రెండవ ప్రపంచ యుద్ధకాలంలో విదేశాలకు వెళ్లటం అనేది వ్యయప్రయాసలతో కూడుకున్న పని అయినప్పటికీ మన రామకృష్ణయ్య గారు ఆ పరిస్థితులకు ధైర్యంగా ఎదురునిల్చి లక్ష్యసిద్ధి కోసం ప్రయత్నించి సఫలుడయ్యాడు. ఎటువంటిఆర్థిక సహాయం దొరకకపోయినా, ఎవరి అండదండలు లేకపోయినా లక్ష్యసిద్ధికోసం చేసే ప్రయాణంమనకు స్ఫూర్తినిస్తుంది. అనంతాకాశంలో విహరించే పక్షిలాగా ప్రయాణం మొదలుపెట్టి, ఎటువంటిఒడిదుడుకులనైనా ఎదుర్కోవాలనే మహా నిశ్చయంతో మొదలు పెట్టిన ప్రయాణాన్ని చూస్తే అనుకున్నది సాధించాలనే తపన ఉంటే ధైర్యం దానంతట అదే వస్తుందని సంకల్ప బలమే గొప్పదనే విషయం మనకు ముద్దురామకృష్ణయ్య గారిని చూస్తే తెలుస్తుంది.

**IV. సృజనాత్మకత/ప్రశంస:**

1. క్రిందివానిలో ఒకదానికి జవాబు రాయండి.(మిత్రునికి లేఖ)

అ) చదువును కష్టంగా భావించవద్దు. ఉన్నత లక్ష్యం పెట్టుకొని, ఇష్టంగా చదువుకుని, అనుకున్నది సాధించాలనితెలుపుతూ మిత్రునికి లేఖ రాయండి.

హైదరాబాద

తేది: 8-6-2019.

ప్రియమైన మిత్రుడు రవికి,

ఇక్కడ అంతా క్షేమం. అక్కడ మీరంతా క్షేమమని తలుస్తాను. ఏడవ తరగతి వార్షిక పరీక్షల్లోమంచి మార్కులు వచ్చాయి. ఇప్పటినుండి మనం హైస్కూలు చదువులోకి ప్రవేశించాము. శ్రద్ధగా చదవాలి. అందరం ఉన్నత స్థానాన్ని పొందాలి. ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, లక్ష్యాన్ని సాధించటానికి ఇష్టంగా చదువుకుంటూ అనుకున్నది సాధించాలని కోరుకుంటున్నాను. నీకు, మన మిత్రులందరికీ శుభాకాంక్షలు.

ఇట్లు,

నీ మిత్రురాలు,

xxxx

**చిరునామా:**
సి.హెచ్. రవి,
ప్రభుత్వ గురుకుల పాఠశాల,
జహీరాబాదు,మెదక్ జిల్లా, తెలంగాణ.

ఆ.మీరు చేసిన ఒక ప్రయాణ అనుభవాన్ని వివరిస్తూ 'వ్యాసం' రాయండి.

జ.నాకు ప్రయాణాలంటే చాలా ఇష్టం. ప్రయాణం చేస్తూ కొత్త ప్రదేశాలను చూడటం, ఆహారపు అలవాట్లుతెలుసుకోవటం చాలా సరదా. ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా తిరుపతికి మా కుటుంబమంతాకలిసి వెళ్ళాలని నిర్ణయించుకున్నాము. నేను మా తమ్ముడు, చెల్లెలు పోటీ పడి బట్టలు, నీటి సీసాలు (వాటర్ బాటిల్స్) సబ్బులు, టూత్పేస్టు మొదలైనవన్ని

Brainbox learn easy

సర్దుకున్నాం. సాయంకాలం ఆరుగంటలకు రైలు స్టేషనుకు చేరుకున్నాము. కొద్దిసేపటికే రైలు వచ్చింది. అందరం ముందే రిజర్వేషను చేయించుకున్న సీటల్లో కూర్చున్నాము. నేను, తమ్ముడు, చెల్లెలు కిటికి సీట్లు కోసం పోట్లాడుకుని కూర్చున్నాము. కిటికీలో నుండి బయటకు చూస్తే వెనక్కి వెళ్ళిపోతున్నట్లుగా చెట్లు, అక్కడక్కడ కనిపించే ఇళ్ళు,మసక వెలుతురులో మనుషులు కనబడ్డారు. రైలు స్పీడందుకుంది. మాక్కూడా నిద్ర వచ్చేసింది.
తెల్లవారేటప్పటికి తిరుపతిలో ఉన్నాము. ముందే బుక్ చేసుకున్న హొటల్ గదిలో దిగి కాలకృత్యాలు తీర్చుకుని దర్శనానికి బయలుదేరాము. ఎక్కడ చూసినా భక్తులు ఎప్పుడెప్పుడు శ్రీనివాసుడిని దర్శిద్దామా అన్న ఆత్రుతతో గోవింద నామస్మరణతో పరిసరాలు పులకించిపోతున్నాయి. పుష్కరిణిలో స్నానం చేసి, వరాహస్వామిని దర్శించుకున్నాము. చుట్టూ ఉన్న ప్రకృతిని పరిశీలిస్తూ ఏడుకొండలు ఎక్కుతూ ప్రకృతి

సౌందర్యానికి అడుగడుగునా ఆశ్చర్యపోతూ బ్రహ్మాండ స్వరూపుడైన శ్రీనివాసుని దర్శించి తరించాము. ఈ తిరుపతి ప్రయాణం ఒక దివ్యానుభూతి తిరిగి హొటల్కు చేరుకుని భోజనం పూర్తయినదనిపించి, తిరుగు ప్రయాణానికి రైలు ఎక్కాము.

## V. పదజాల వినియోగం:

Brainbox learn easy

1. కింది వాక్యాల్లో గీతగీసిన పదానికి తగిన అర్థాన్ని గుర్తించండి. త

అ). పై చదువుకు సరిపడా <u>ద్రవ్యం</u> నావద్ద లేకుండె. ( ఇ )
అ) శక్తి ఆ) సామర్థ్యం ఇ) డబ్బు ఈ) వస్తువు

ఆ). నా మిత్రునికి సహాయపడతనని నేను <u>వాగ్దానం</u> చేశాను. ( ఆ )
అ) మాటతీసుకొను ఆ) మాటయిచ్చు ఇ) మాట మార్చు ఈ)డబ్బు ఇచ్చు

2. కింది జాతీయాలను సొంత వాక్యాలలో రాయండి.

ఉదా: **అందె వేసిన చేయి**: సీసపద్యాలు రాయటంలో గంగుల శాయిరెడ్డి <u>అందెవేసిన చేయి.</u>

అ. **పట్టరాని సంతోషం**: నేను పరీక్షలలో విజయం సాధించినందుకు <u>పట్టరాని సంతోషం</u> కలిగింది.

ఆ. **దేవునిపై భారం వేయు**:నాకు గణితంలో మార్కుల కోసం <u>దేవునిపై భారంవేసాను</u>.

ఇ.**గుండె ఝల్లుమను:** దారిలో పామును చూసి రాధకు <u>గుండె ఝల్లుమన్నది</u>.

ఈ. **చెమటలు పట్టు:**సినిమా హాలులో మాష్టారును చూసి నాకు <u>చెమటలు పట్టాయి.</u>

**<u>భాషను గూర్చి తెలుసుకుందాం:</u>**

**వ్యాకరణాంశాలు :**

1. కింది వాక్యాలలో గీత గీసిన పదాలు ఏ సమాసములో గుర్తించి వాటి పేర్లు రాయండి.

అ. ఆదిశేషునికి వేయి తలలు -వేయి సంఖ్య గల తలలు -ద్విగు సమాసం
ఆ. కృష్ణార్జునులు సిద్ధమైనారు -కృష్ణుడు మరియు అర్జునుడు-ద్వంద్వ సమాసం
ఇ.రవి, రాము అన్నదమ్ములు-అన్న మరియు తమ్ముడు-ద్వంద్వ సమాసం
ఈ. వారానికి ఏడురోజులు-ఏడు సంఖ్య గల రోజులు-ద్విగు సమాసం
ఉ. నూరేండ్లు జీవించు-నూరు సంఖ్య గల ఏండ్లు-ద్విగు సమాసం

**2. ఈ క్రింది పదాలను విడదీసి సంధి పేరు రాయండి.**

| | | |
|---|---|---|
| అ. విద్యాభ్యాసం | -విద్య + అభ్యాసం | -సవర్ణదీర్ఘ సంధి |
| ఆ.మొదలయింది | -మొదలు + అయింది | - ఉత్వసంధి |
| ఇ.విద్యార్థులు | - విద్య + అర్థులు | -సవర్ణదీర్ఘ సంధి |
| ఈ. ఏదైనా | - ఏది + ఐనా | -ఇత్వసంధి |
| ఉ.వారందరు | -వారు + అందరు | - ఉత్వసంధి |

**3. ఈ క్రింది పదాలను పరిశీలించండి.**

| | |
|---|---|
| అ. రామయ్య | -రామ + అయ్య |
| ఆ.మేనత్త | -మేన + అత్త |
| ఇ.సెలయేరు | -సెల + ఏరు |
| ఈ.ఒకానొక | -ఒక + ఒక |

పూర్వపదం చివర ఉన్న అచ్చు ఏది?
పరపదం మొదట ఉన్న అచ్చు ఏది?
పూర్వపదం చివరి అచ్చు పరపదం మొదటి అచ్చుతో కలిస్తే ఏం ఏర్పడింది? పై ఉదాహరణలు చూసినప్పుడు మొదటిపదం చివరన 'అ'అచ్చు ఉంటుంది. రెండవపదం మొదట అ,ఏ,ఒ మొదలైన అచ్చులు ఉన్నాయి. సంధిజరిగినప్పుడు మొదటిపదం చివరి అచ్చు 'అ' లోపించి రెండో పదం మొదటిఅచ్చు వచ్చి చేరితే కింది విధంగా ఉంటాయి.
1. రామయ్య→ లాంటి పదాల్లో సంధి ఎప్పుడూ అవుతుంది. (నిత్యం)
2. మేనత్త, మేనయత్త →లాంటి పదాల్లో సంధి జరుగవచ్చు, జరుగకపోవచ్చు. వైకల్పికం)
3. సెలయేరు →లాంటి పదాలు 'సెలేరు' లాగా మారకుండా 'సెలయేరు' లాగానే ఉంటాయి. (నిషేధం)
4. ఒకానొక →లాంటిపదాలు'ఒకొక' లాగ మారకుండా మరోరూపంలోకి అంటే 'ఒకానొక' లాగామారుతాయి. (అన్యకార్యం)
(మొదటి పదం చివరి అచ్చు పూర్వస్వరం. రెండోపదం మొదటి అచ్చు పరస్వరం.)
'అ' కు అచ్చులు (అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ, ఎ, ఏ, ఐ, ఒ, ఓ, ఔ) పరమైతే ఏర్పడే సంధి 'అత్వసంధి'

Brainbox learn easy

**అకారసంధి:-** అత్తు (అత్తు అంటే హ్రస్వమైన 'అ') నకు అచ్చు పరమైనపుడు సంధి బహుళముగానగు.

**కింది పదాలను కలిపిరాయండి. ఏం జరిగిందో చెప్పండి.**

| | | |
|---|---|---|
| అ. తగిన + అంత | –తగినంత | -అకారసంధి |
| ఆ. సీత + అమ్మ | -సీతమ్మ | -అకారసంధి |
| ఇ.అక్కడ + అక్కడ | -అక్కడక్కడ | -అకారసంధి |
| ఈ. అందక + ఉండెను | -అందకుండెను | -అకారసంధి |
| ఉ. చెప్పుట + ఎట్లు | -చెప్పుటెట్లు | -అకారసంధి |
| ఊ. రాక + ఏమి | -రాకేమి | -అకారసంధి |

Brainbox learn easy